క్లుప్తంగా

వయనాడ్ బాధితులను ఆదుకోవాలి

తలకొండపల్లి: వయనాడ్ బాధితులను ప్రతిఒక్కరూ ఆదుకోవాలని సీఐటీయూ ఆమనగల్లు ఏరియా కన్వీనర్ జల్లెల పెంటయ్య ప్రజలకు పిలుపు నిచ్చారు. మంగళవారం పెంటయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భిక్షాటన చేసి డబ్బులు సేకరించారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలోని వ్యాపార సంస్థలు, దుకాణా సముదాయాలు, వర్తక సంఘం, చిరు వ్యాపారం చేసుకునే వారి దగ్గరికి వెళ్లి విరాళాలు సేకరించినట్లు తెలిపారు. కేరళలో జరిగిన ప్రకృతి విలయ తాండవాన్ని కేంద్ర ప్రభుత్వం స్పందించి జాతీయ విపత్తుగా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ చెన్నయ్య, యాదయ్య, గ్రామ పంచాయతీ వర్కర్స్ మండల ప్రధాన కార్యదర్శి యాదమ్మ, కుమార్, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం నియామకం


నూతన కార్యవర్గ సభ్యులతో సీఐటీయూ నాయకుడు పెంటయ్య

తలకొండపల్లి: మండల పరిధిలోని వెంకటాపూర్‌లో మంగళవారం సీఐటీయూ ఆమనగల్లు ఏరియా కన్వీనర్ పెంటయ్య సమక్షంలో యువజన సంఘం నూతన కార్యావర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వంపుగూడెం కుమార్, ప్రధాన కార్యదర్శిగా మద్దూర్ మహేష్, కోశాధికారిగా మల్లేష్, సహకార సహాయ కార్యదర్శిగా నరసింహం, ఉపాధ్యక్షుడిగా శ్రీశైలంతో పాటు, మరో 12 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేశారు.

వీహెచ్‌పీఎస్ అధ్యక్షుడిగా మల్లయ్య నియామకం



తలకొండపల్లి: భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా యడవల్లికి చెందిన తౌటి మల్లయ్య నియామకం అయ్యారు. హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో సోమవారం సాయంత్రం బీవీహెచ్‌పీఎస్ రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మల్లయ్యను ఎంపిక చేసి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా మల్లయ్య అనేక పదవులు పొంది సంఘం బలోపేతానికి కృషి చేశాడని గుర్తు చేశారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన మల్లయ్య మాట్లాడారు. ఈ పదవీతో తనపై మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము మహేష్, సంఘం జాతీయ గౌరవ మహిళా అధ్యక్షురాలు గిద్దె భాగ్యమ్మలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బీసీల మహాధర్నాకు ఐక్యవేదిక మద్దతు

తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాఘువేందర్


జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాఘువేందర్

కడ్తాల్: బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మంగళవారం జరిగిన మహాధర్నాకు తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు, మండల కేంద్రానికి చెందిన ఎర్రోళ్ల రాఘువేందర్ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యతో పాటు పలువురు ఎంపీలతో కలిసి దీక్షలో పాల్గొన్నట్లు రాఘువేందర్ పేర్కొన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి, బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు.

సభ్యత్వ నమోదు

యాచారం: పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ నమోదును జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్ మంగళవారం మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టారు. యాచారం, చింతపట్ల, నల్లవెల్లి, మాల్, నక్కర్తమేడిపల్లి, గునుగల్ తదితర ఉన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులను కలిశారు. గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో టైం టేబుల్‌ను పాత పద్ధతిలోనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, యాదగిరి, గౌరవ అధ్యక్షుడు బోజయ్య పాల్గొన్నారు.


ఆమనగల్లు: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్


తలకొండపల్లి: జయశంకర్ సార్ జయంతి వేడుకల్లో ఎంపీడీఓ శ్రీకాంత్, తదితరులు


మాడ్గుల: జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ పద్మావతి

ఆచార్య జయశంకర్‌కు నివాళి

తెలంగాణ ఉద్యమ నిర్మాత ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను నియోజకవర్గంలోని పలు మండల కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలలో, అధికారులు, రాజకీయనాయకులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.


ఇబ్రహీంపట్నం: మండల పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ వెంకటమ్మ సిబ్బంది


మంచాల: మండల కార్యాలయంలో ప్రత్యేకాధికారి సుభాషిణి తదితరులు


యాచారం: జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి


ఇబ్రహీంపట్నం: అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నేతలు

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

- కల్వకుర్తిని ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్: కల్వకుర్తి నియోజకవర్గంతో పాటు, నూతనంగా ఏర్పడిన కడ్తాల్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అభివృద్ధి పనులకు సంబంధించి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే తహసీల్దార్ కార్యాలయం వరకూ సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.25 లక్షల నిధులు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. గుర్లకుంటతండా బీటీ రోడ్డు పనులను వారం రోజుల్లో ప్రారంభించక పోతే బ్లాక్‌లిస్టులో పెట్టాలని పీఆర్ ఏఈ పరమేశ్‌ను ఆదేశించారు. అదే విధంగా స్త్రీశక్తి, భవన నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలన్నారు.

ప్రతి ఒక్కరూ పాల్గొనాలి: ఎమ్మెల్యే

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని, లక్ష్య సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. తలకొండపల్లి వెళ్లే రహదారికి ఇరువైపులా అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త వ్యర్థాల తొలగింపు, దోమల నివారణ, నాలాలను శుభ్రపరచడం, చెరువుల సంరక్షణ, వనమహోత్సవ వంటివి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కాలనీల్లో నీరు నిల్వ ఉండకుండా, చెత్త వ్యర్థాలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మానవ మనుగడకు ఆరోగ్యకర జీవనానికి పచ్చదనం ఎంతో అవసరమన్నారు. డీటీడీఓ రామేశ్వరి దేవి, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కమ్లీ మోత్యానాయక్, బీక్యానాయక్, నర్సింహ, భాస్కర్‌రెడ్డి, బీచ్యానాయక్, యాదగిరిరెడ్డి, వెంకటేశ్, వేణుగోపాల్, జహంగీర్‌అలీ, జహంగీర్‌బాబా తహసీల్దార్ ముంతాజ్, ఎంపీడీఓ సుజాత, పాల్గొన్నారు.

గద్దర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ఆమనగల్లు: ప్రజా గాయకుడు గద్దర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. కవులు, కళాకారులకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తగిన గౌరవం అందిస్తుందని ఆయన చెప్పారు. ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్టాండ్ వద్ద మంగళవారం ప్రజాగాయకుడు గద్దర్ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వస్పుల జంగయ్య నిర్వహించారు. వారు గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమసమాజ స్థాపనే ధ్యేయంగా గద్దర్ చివరివరకు పోరాడారని గుర్తు చేశారు.


కడ్తాల్: ఎమ్మెల్యేకు నివేదిక ఇస్తున్న నాయకులు


ఆమనగల్లు: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

అధికార పరిధిని తగ్గించొద్దు


ఆర్డీఓ సూరజ్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

- బార్ అసోసియేషన్ సభ్యులు

ఆమగనల్లు: జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అధికార పరిధిని రూ.20 లక్షల నుంచి రూ.10 లక్షలకు తగ్గించడాన్ని ఆమనగల్లు బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అధికార పరిధిని తగ్గించొద్దని కోరుతూ మంగళవారం కందుకూరు ఆర్డీఓ సూరజ్‌కుమార్, స్థానిక కోర్టు జడ్జి కాటం స్వరూప, ఆమనగల్లు తహసీల్దార్ లలితలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అధికార పరిధిని తగ్గించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారపరిధిని యథావిధిగా కొనసాగించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపల్లి జగన్, కార్యదర్శి ఆంజనేయులు, సీనియర్ న్యాయవాది యాదీలాల్, న్యాయవాదులు రామకృష్ణ, మధు, శేఖర్, కృష్ణ, మల్లేశ్, గణేశ్, సంతోష్‌కుమార్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రసేనారెడ్డి సేవలు మరువలేనివి

ఇబ్రహీంపట్నం: మండల పంచాయతీరాజ్ ఏఈగా పనిచేసి బదిలీపై వెళ్తున్న రాష్ట్ర పీఆర్ ఇంజనీర్ల ఉద్యోగ సంఘం అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి సేవలను మరవలేమని మాజీ ఎంపీపీ కృపేష్, మాజీ జెడ్పీటీసీ భూపతిగాళ్ల మహిపాల్‌లు పేర్కొన్నారు. మంగళవారం కేఎంఆర్ ఫంక్షన్ హాల్లో వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ఏఈగానే కాకుండా ఈ ప్రాంతంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన చురుకుగా పాల్గొని తన వంతు సహాయసహకారాలు అందించేవారని గుర్తు చేశారు. ప్రజాప్రతినిధులను, అధికారులను, కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో ఇంద్రసేనారెడ్డి కీలక పాత్ర పోషించేవారన్నారు. తనకు అభివృద్ధి పనుల విషయంలో ఎంతో చేదోడువాదోడుగా ఇంద్రసేనారెడ్డి నిలిచారని మాజీ ఎంపీపీ కృపేష్ తెలిపారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పరమేశ్ మాట్లాడుతూ వివిధ పాఠశాలల్లోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించడమేగాక టీచర్స్‌డేను పురస్కరించుకొని ఉపాధ్యాయులను ఇంద్రసేనారెడ్డి సన్మానించారని చెప్పారు.


వీడ్కోలు సభలో ఇంద్రసేనారెడ్డిని సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ కృపేశ్, అధికారులు, కాంట్రాక్టర్లు

అనంతరం ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారిగా, మండల ఏఈగా ఈ ప్రాంతంతో తన విధి నిర్వహణకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు అందించిన సహాయసహకారాలను ఎన్నటికీ మరిచిపోలేనన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, సీడీపీఓ శాంతిశ్రీ, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్‌రెడ్డి, మండల విద్యాధికారి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, మండల పరిషత్ సూపరింటెండెంట్ జంగయ్యగౌడ్, ఎంపీఓ లక్‌పతినాయక్, మిషన్ భగీరథ డీఈ రాజు, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పరమేశ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీర్లు, అధికారులు, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విశ్వకర్మ సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటి విరాట్ విశ్వకర్మ సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గన్నోజు శేఖర్‌చారి, మాజీ మండల అధ్యక్షుడు కాసోజు వీరచారి నేతృత్వంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా కాసోజు శ్రీనివాస్‌చారి, ఉపాధ్యక్షుడిగా అందోజు శ్రీనివాస్‌చారి, ప్రధాన కార్యదర్శిగా మడుపోజు మహేశ్‌చారి, కార్యదర్శిగా రాచకొండ సుధాకర్‌చారి, కోశాధికారులుగా తూంకోజు బాలబ్రహ్మచారి, సల్వోజు నాగరాజుచారిలతోపాటు మరో పది మందిని సలహాదారులుగా, సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.


ఇబ్రహీంపట్నం నూతన కార్యవర్గం

ప్రొటోకాల్ పాటించాలి

తలకొండపల్లి: ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించాలని బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ అనిల్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధుతో పాటు, గెలిచిన బీజేపీ నాయకులు, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ఫొటోను ఫ్లెక్సీలో పెట్టాలని, శిలాఫలకాలపై ఆయన పేరును రాయాలని అనిల్ చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రంగారెడ్డికి అనిల్ వినతిపత్రం అందజేశారు. స్వచ్ఛదన- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పండ్లనిచ్చే మొక్కలను నాటాలన్నారు. కోనో కార్పస్ మొక్కలను తొలగించాలని వినతిపత్రంలో కోరారు. కుమార్‌గౌడ్, సేస్యనాయక్, గణేష్, భరత్, పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న అనిల్

తల్లి పాలలో రోగ నిరోధక శక్తి


కడ్తాల్: తల్లి పాల ప్రాముఖ్యతను వివరిస్తున్న శబరి

కడ్తాల్: తల్లిపాలలో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందని, అవి అమృతంతో సమానమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శబరి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో మహిళలకు అవగాహన నిర్వహించారు. శబరి మాట్లాడుతూ బిడ్డపుట్టిన గంటలోపే తల్లి పాలు పట్టించాలన్నారు. శోభారాణి, అంజమ్మ, సంగీత పాల్గొన్నారు.

తలకొండపల్లి: తల్లి పాలు శిశువుకు సంపూర్ణ పౌష్టికాహారం అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు తిరుమల, మమతలు పేర్కొన్నారు. తల్లి పాలతో బిడ్డలో రోగ నిరోధక శక్తి పెరిగి త్వరితగతిన ఎదగడానికి అవకాశముంటుందన్నారు. ముత్యం, జ్యోతి, కార్యదర్శి విజయ, టీచర్స్ విజయ, కమల పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- స్వచ్ఛదనం- పచ్చదనంలో భాగస్వామ్యం తప్పనిసరి

ఆమనగల్లు: పరిసరాల పరిశుభ్రతే లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చింతలపల్లి గ్రామంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కుసుమమాధురి, తహసీల్దార్ లలిత, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాఘవేందర్, పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, తదితరులు పాల్గొన్నారు.


ఆమనగల్లు: చింతలపల్లిలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

పట్టణంలో మున్సిపల్ కమిషనర్

ఆమనగల్లు పట్టణంలో మున్సిపల్ కమిషనర్ వసంత సిబ్బందితో రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగింపజేశారు. పలు వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించారు. మండల ప్రత్యేకాధికారి సుజాత, ఎంపీడీఓ కుసుమమాధురి, తహసీల్దార్ లలిత తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను శుభ్రపరిచారు. స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్ పర్సన్ బర్ల మంగ, కమిషనర్ రవీంద్ర సాగర్ పనులను పర్యవేక్షించారు. వివిధ వార్డుల్లో ఏర్పడిన గుంతలను పూడ్చివేయించారు.

మండల పరిధిలో....

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని చర్లపటేల్‌గూడ, పోచారం గ్రామంలో ఎంపీడీఓ వెంకటమ్మ, ఏపీఓ తిరుపతాచారిలు పాల్గొన్నారు.

మాడ్గుల: గ్రామాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎంపీడీఓ పద్మావతి అన్నారు. కోల్కులపల్లి, దొడ్లపహడ్, నర్సాయిపల్లి, గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు.

తలకొండపల్లి: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని ఎంపీడీఓ శ్రీకాంత్ అన్నారు. మండల పరిధిలోని వెంకటాపూర్ తండాలో ఆయన పర్యటించారు. వనమహోత్సవంలో భాగంగా ఓ వెంచర్‌లో 4వేల మొక్కలు నాటడానికి కూలీలు తీస్తున్న గుంతలను శ్రీకాంత్ పరిశీలించారు. కొలతల ప్రకారం గుంతలు తీయాలని కూలీలతో చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రఘు, ఏపీఓ కృష్ణ, టీఏ శ్రీనివాస్, కార్యదర్శి ఆనీస్‌రెడ్డి, మేట్స్ శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నం: మొక్క నాటుతున్న ఎంపీడీఓ వెంకటమ్మ

మంచాలలో..

మంచాల: అందరు మొక్కలు నాటాలని మండల ప్రత్యేక అధికారి సుభాషిణి అన్నారు. ఆగాపల్లి గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మొక్కల అవశ్యకతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాల శంకర్, పంచాయతీ కార్యర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో

యాచారం: ఆయా గ్రామాల్లో ఎంపీడీఓ నరేందర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి శ్రీలత పాల్గొని నీటి ట్యాంకులు శుభ్రం చేయించారు. అనంతరం ఆయా గ్రామాల్లో మొక్కలు నాటారు.


తలకొండపల్లి: వెంకటాపూర్ తండాలో గుంతలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీకాంత్


మాడ్గుల: మొక్కల పెంపకంపై అవగహన కల్పిస్తున్న ఎంపీడీఓ పద్మావతి


మంచాల: ఆగాపల్లిలో మొక్క నాటిన మండల ప్రత్యేకాధికారి సుభాషిణి తదితరులు


యాచారం: చౌదర్‌పల్లి గ్రామంలో నీటి ట్యాంకు వద్ద శుభ్రం చేయిస్తున్న ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి

ఆర్థిక సాయం


నగదు ఇస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన జంగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీక్యానాయక్, మాజీ వార్డు సభ్యులు మల్లయ్య, శ్రీను, రవి, మహేశ్, శ్రీను తదితరులు ఉన్నారు.